ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 11-05-2025 పేజీలు : 5

## ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూములిచ్చిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద





2 లో..




# అకాల వర్షం.. అపార నష్టం

- అన్నదాతపై వరుణుడి కన్నెర్ర
- చేతికి వచ్చిన పంట నీళ్లపాలు
- కల్లాల్లోనే తడిసి ముద్దయిన ధాన్యం
- జిల్లాలో మామిడి పంటకూ తీరని నష్టం

వరంగల్, మే 10: జిల్లాలో మూ డు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచింది. భారీ వర్షం కారణంగా కల్లాల్లో ఉన్న ధాన్యం మొత్తం నీటిపాలుకాగా అపార నష్టం వాటిల్లింది. ఓ వైపు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు యు ద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నా, వరుణుడి భారి నుంచి రైతు తప్పించుకో లేకపోయాడు. జిల్లాలో దాదాపుగా వరి కోతలు పూర్తి కావచ్చినప్పటికీ కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. చేతిక వచ్చిన పంట నీళ్లపాలు కావడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఆరుగా లం శ్రమించి సాగు చేసిన పంట ప్రకృతి వైపరీతం కారణంగా నీటిపాలుకాగా, రైతులకు కోలుకోలేని విధం గా నష్టాన్ని కలిగించింది. అలాగే మామిడి సైతం అకా ల వర్షాలకు పెద్ద మొత్తంలో నేలరాలడంతో రైతులకు భారీ నష్టాన్ని మిగల్చింది.




## బిఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం

- ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి
- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందిలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

3 లో..

స్టేషన్ ఘనపూర్, మే 10 (ప్రజాజ్యోతి) : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య హాజరయ్యారు. అత్యంత వేగంగా సమాచార సేకరణకు సోషల్ మీడియా ఆయుధంగా మారిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , టీపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నే సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



5 లో..

## ఆపదలో మీ వెన్నంటే ఉంటా..

కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి, మే-10(ప్రజాజ్యోతి): హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా నేడు అతన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

# అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం

**- అర్ధరాత్రి 3 గంటలకు కాంటాలు**

**- మామూలు ఇస్తేనే కాంటాలు పెడుతున్న హమాలీలు - నిమ్మకు నీరత్తనట్టు వ్యవహరిస్తున్న ఐకెపి సంఘాలు**






**వర్ధన్నపేట, మే 10 (ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద మార్కెట్ యార్డు లో అకాల వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం. సకాలంలో ధాన్యం కాంటాలు కాక అన్నదాతలు అకాల వర్షాలకు తడిసి మొలకాలలు వస్తున్నాయని అన్న దాతలు ఆందోళన చెందుతున్నారు. రోజులవారీగా వర్షాలు పడటం వలన. వరి ధాన్యం కుప్పను తిరగబోసి ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. వరి పండించిన దాని కంటే అమ్ముకోవడానికి ఇబ్బందులకు గురి వుతున్నామని అన్నారు. ఒక దిక్కు వర్షాలతో తడుస్తున్న వరి ధాన్యం. ఇంకో దిక్కు హమాలీల కొరత ఐకెపి కేంద్రాలలో బడ రైతుల దగ్గర.మామూలు తీసుకుంటూ. అర్ధరాత్రి 3 గంటలకు ఒక సీరియల్ అనేది లేకుండా కాంటాలు పెడుతున్నారని అన్నదాతలు వాపోయారు.మార్కెట్ యార్డులో బార్దన్ బేళ్లు లారీలు రావడం వలన నియోజకవర్గానికి మొత్తం ఇక్కడి నుండే బార్దన్ తీసుకుపోవడానికి లారీలు ట్రాక్టర్లకు లోడింగ్ వెయ్యడం. లారీలను బార్దన్ అన్లోడ్ చేయడం వలన. వరి ధాన్యం కాంటాలు నత్త నడక నడుస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి ధాన్యం కాంటాలు పెట్టే హమాలీలు సపరేట్గా ఉండాలని రైతులు ఎన్నిసార్లు ఐకెపి సంఘాలకు మార్కెట్ కార్యదర్శి కి విన్నవించిన నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని రైతులు అన్నారు. తడిసిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. లేదంటే రోడ్ ఎక్కి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఐకేపీ సంఘాలు ఇష్ట రీతిగా కాంటలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వరి ధాన్యం కాంటాలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని రైతుల కోరారు.

# ఆటో ను ఢీకొన్న బొలెరో వాహనం

**ఒకరు మృతి, ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలు.**

**రాయపర్తి,మే 10 ప్రజా జ్యోతి:**
ప్రమాదవశాత్తు ఆటో ను బొలెరో వాహనం ఢీ కొట్టడం తో మహిళా మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది.స్థానికులు,పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొలను పల్లి గ్రామానికి చెందిన మహిళా కూలీలు శనివారం ఆటో లో జనగామ జిల్లా పాలకుర్తి కి మక్కజొన్న పొట్టు ను తీసే పనికి వెళ్లారు.పనిని ముగించుకొని తిరిగి వస్తుండగా రాయపర్తి నుండి పాలకుర్తి వెళ్తున్న బొలెరో వాహనం అతివేగంగా వచ్చి ఆటోను బలంగా ఢీ కొట్టింది.ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందగా,ముగ్గురు మహిళలు మహిళలు తీవ్రంగా గాయ పడ్డారు.ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు 108 వాహనంలో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పిడుగుపాటుకు దుక్క టేఎద్దు మృతి



**రాయపర్తి మే 10 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని మహబూబ్నగర్ గ్రామంలో శనివారం గాలివాన తో కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి ఎలుక పెల్లి యాకయ్యకు చెందిన దుక్కిటేద్దు 65 వేల విలువ గలది పిడుగుపాటుతో మృతి చెందింది అని కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపారు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన తనకు వ్యవసాయం చేయాలంటే ఉన్న రెండు ఎద్దులలో ఒకటి చనిపోవడంతో కన్నీరు మున్నీరయ్యారు .ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

# 50 వేల క్వింటాళ్ల ధాన్యం బస్తాల తరలింపు పూర్తి

**- తహసిల్దార్ సైదులు**

**- ధాన్యం తరలింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న అధికారులు**



**మరిపెడ,మే10(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్ష భావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యాన్ని తరలించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ ఆదేశాలతో మరిపెడ మండల పరిధిలోని ఐకెపి,సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యం బస్తాలను తరలించడానికి గత కొద్ది రోజులుగా రెవెన్యూ శాఖ అధికారి మరిపెడ తాసిల్దార్ దొడ్డారపు సైదులు ఆధ్వర్యంలో రోడ్డు ట్రాన్స్ పోర్ట్,పోలీస్ అధికారుల సహకారంతో రహదారులపై ఖాళీగా తిరుగుతున్న లారీలు,ట్రాక్టర్లు వంటి వాహనాలను సమీకరించి,ఇప్పటివరకు 50 వేల క్వింటాళ్ల ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించారు.సన్న ధాన్యాన్ని అభయపాలెం గ్రామంలోని రైస్ మిల్లుకు,దొడ్డు ధాన్యాన్ని తొర్రూరు లోని రైస్ మిల్లుకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా మరిపెడ తాసిల్దార్ సైదులు మాట్లాడుతూ ఇప్పటికే మండల పరిధిలోని సొసైటీ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 16 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి 50వేల క్వింటాళ్ల,లక్ష ఇరువై వేల ధాన్యం బస్తాలను ప్రభుత్వం అనుమతి ఇచ్చిన రైస్ మిల్లులకు తరలించామని,రెండు మూడు రోజుల్లోనే మిగిలిన ధాన్యం తరలింపు పూర్తి చేస్తామని రైతులు సహకరించాలని వర్షాలు వస్తే ధాన్యాన్ని కాపాడుకునేందుకు పట్టాలు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూములిచ్చిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**




**వరంగల్ బ్యూరో, మే10(ప్రజాజ్యోతి):**
ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందించిన రైతులకు నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో భూముల అందజేసిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు పురోగతి, దామెర చెరువు సుందరీకరణ, పైడిపల్లి లో స్పోర్ట్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్లోని నాయుడు పెట్రోల్ పంప్ నుండి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలా వరంగల్, ఉర్సు, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలోదామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువును ఇరిగేషన్ శాఖ నుండి కుడాకు బదలాయింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పైడిపల్లి లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకు గాను ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్ దాస్, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలు,

**శాయంపేట మే 10 ప్రజా జ్యోతి:**
మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాలు చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి, అంకురారోహణము విశ్వక్సేన ఆరాధన రక్షాబంధన పూజ యాగ్నీకులు వీరవెల్లి వేణుగోపాలాచార్యులు అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి పూజ హోమం నిర్వహించారు. అనంతరం ధ్వజారోహం గరుడ పటం ఎగరవేసి గరుడ ముద్ర ప్రసాదాలు సంతానం లేని దంపతులకు భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్



బోర్డ్ చైర్మన్ సామల బిక్షపతి, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందగట్ల కోటేశ్వరరావు, వినుకొండ శంకరా చారి,దిండిగాల వంశి, మామిడి ప్రమోద్, కంబత్తుల ప్రకాష్, మంత్రి చందు, గిద్దమారి సురేష్, నడిగట్టు సాంబయ్య ,భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా అబద్దాలు ప్రచారం

- ప్రజా సంక్షేమ అభివృద్ధి, పథకాలను ప్రజలకు చేర వేయడంలో సోషల్ మీడియా సమన్వయ కర్తలదే ముఖ్య పాత్ర
- కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలి
- కడియం కుటుంబం వెన్నంటే ఉండి నిస్వార్ధంగా పని చేస్తున్న సోషల్ మీడియా వారియర్స్ కి ధన్యవాదాలు
- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందిలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**స్టేషన్ ఘనపూర్, మే 10 (ప్రజాజ్యోతి) :**




స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య హాజరయ్యారు. అత్యంత వేగంగా సమాచార సేకరణకు సోషల్ మీడియా ఆయుధంగా మారిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , టీపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నే సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూప్రస్తుతం వార్త ప్రసార సాధనాలతో అవసరం లేకుండా ప్రపంచంలో ఎక్కడ ఎం జరిగిన సోషల్ మీడియా ద్వారా క్షణాలలో తెలిసిపోతుందని అన్నారు. అందుకే సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సాధనంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం యువత సోషల్ మీడియాకు అడిక్ట్ అయిపోయారని అన్నారు. రాజకీయ రంగంలో సైతం సోషల్ మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. అందుకే కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాపై వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బిఆరఎస్ పార్టీ అధికారం కోల్పోయాక సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని విదేశాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యలను ప్రచారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సైతం సోషల్ మీడియా ను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మెదటి సారిగా నిర్వహించినట్లు వెల్లడించారు. సోషల్ మీడియా వారియర్స్ ను స్థానిక మండల, గ్రామ నాయకులు కలుపుకొని వెళ్లాలని, వారిని ప్రోత్సాహించాలని సూచించారు. స్థానిక నాయకత్వం వారికీ అండగా నిలవాలని తెలిపారు. సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ విభాగలలో ఆక్టివ్ గా పని చేసే వారికీ ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే ఎజెండా గా ముందుకు వెళదామని పిలుపునిచ్చారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం సోషల్ మీడియా సమన్వయకర్తలదే ముఖ్య పాత్ర ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఫేస్ బుక్, ఎక్స్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా మధ్యమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడం తో పాటు ప్రతిపక్షాల ద్వారా కలిగిన, కలుగుతున్న కష్టాలను, నష్టాలను వివరించాలన్నారు.ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. తన 30ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు సేవలందిస్తూ మచ్చలేని నాయకుడిగా పేరున్న కడియం శ్రీహరి పై అసూయతో కొందరు పని లేని వ్యక్తులు అసత్యాలు ప్రచారాలు చేయాలని చూస్తున్నారు. కానీ వాటిని ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. 15 ఏళ్లుగా మా కడియం కుటుంబం వెన్నంటే ఉండి నిస్వార్ధంగా పని చేస్తున్న సోషల్ మీడియా వారియర్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే కడియం శ్రీహరి ధ్యేయం అన్నారు. రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలియజేసారు. కడియం శ్రీహరి కుటుంబ సభ్యుల గురించి ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్, యువజన కాంగ్రెస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశానికే ఆయువు పట్టు

- గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంలో కలిసి కట్టుగా ఉండాలి
- గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో యువతకు దిశ నిర్దేశం చేసిన రాజేష్ నాయక్



**కోడకండ్ల రూరల్, మే 10 (ప్రజా జ్యోతి) :**

మండలంలోని బోడోనికుంట తండా గ్రామంలో నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులును రాజేష్ నాయక్ ఎన్నుకున్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ల అదేనుసారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతూ రవి నాయక్ , ఉపాధ్యక్షుడు ధరావత్ నిమా నాయక్ ల ఆధ్వర్యంలో శనివారం పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ సమక్షంలో బోడోనీకుంట తండా గ్రామ యూత్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి గా బానోతూ సురేష్ నాయక్,ఉపాధ్యక్షుడు బానోతూ మనీరామ్ నాయక్, ధరావత్ రామోజీ నాయక్ లను ఎన్నుకొనగా ప్రధాన కార్యదర్శులు ధరావత్ రాజేందర్ నాయక్,బానోతూ యాకూబ్ నాయక్,కార్యదర్శులు గా ధరావత్ రాజ్ కుమార్ నాయక్, బానోతూ రవికుమార్ నాయకులతో పాటు సంయుక్త కార్యదర్శిలు గా బానోతూ రాజు నాయక్,బానోతూ ఉపేందర్ నాయక్, దరావత్ మోహన్ నాయక్,భూక్యా రవి నాయక్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ... యువత దేశానికే అయువు పట్టు అని అన్నారు.గ్రామ నికి అభివృద్ధి చేసుకోవడంలో యువత ముందుండాలని సూచించారు.ముఖ్యంగా యూత్ కాంగ్రెస్ సభ్యులు గ్రామంలో అందరికీ సమాన దృష్టితో చూసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలన్నారు.ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ పై గానీ మన నాయకులపై విషప్రచారం చేస్తే తప్పక ప్రతిఘటించాలన్నారు.త్వరలో వచ్చే స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్ లను తప్పకుండా గెలిపించుకోవాలని సూచించారు.కష్ట పడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందనీ ఈ సందర్భంగా యూత్ నాయకులకు రాజేష్ నాయక్ దిశ నిర్దేశం చేశారు.

## గీత కార్మికున్ని పరామర్శించిన బాల్నె వెంకట మల్లయ్య


**స్టేషన్ ఘనపూర్, మే 10 ( ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ మండలం



పాముసూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి అశోక్ తండ్రి వీరయ్య రోజువారి వృత్తిలో భాగంగా మే 09 శుక్రవారం ఉదయం 9 గంటలకు తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకు జారి కింద పడిపోయాడు. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ కు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య , వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పక్కటెముకలు విరిగాయని నడుముకు బలమైన గాయాలు తగిలిన తగిలాయని వీరిని వరంగల్ లేదా హైదరాబాదుకు తీసుకువెళ్ళమని డాక్టర్ సూచించారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తాళ్లపెల్లి అశోక్ కు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. అలాగే ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే అందరికీ అందించి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరారు. పెండింగ్ లో ఉన్న తాటి కార్పొరేషన్ నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలని జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజికేఎస్, జిల్లా నాయకులు నామాల శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల రఘురాములు, గట్టు రమేష్, టిసిఎస్ అధ్యక్షులు బత్తిని శ్రీను, తాళ్లపల్లి బాబు, తాళ్లపల్లి నర్సయ్య, తాళ్లపల్లి నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దీవెనలు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలి

**ఎమ్మెల్సీ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**శాయంపేట మే 10 ప్రజా జ్యోతి:**

పెద్దమ్మతల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్,ఎమ్మెల్సీ బండా ప్రకాష్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామంలో శనివారం ముదిరాజ్ ల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు, దేవు సాంబ య్య, బండి సారంగపాణి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,ముదిరాజ్ సోదర సోదరీమణులు,బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**మే 20న దేశవ్యాప్త సమ్మె-సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

**హసన్ పర్తి, మే-10(ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో సీఐటీయూ నాయకులు గబ్బెట సతీష్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని,100 సంవత్సరాల చరిత్ర ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం 4లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం లేబర్ కోడులను అమలుకు



తెస్తున్నారని అన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నరని, సామాజిక భద్రత నుండి తప్పుకొని, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించిందనీ, స్కీం వర్కర్స్ లో కార్మికులుగా గుర్తించాలనీ,నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. పనికి ఆహార పథకాన్ని 200 రోజుల పని దినాలు రూ.600 ఇవ్వాలని అన్నారు. మే 20న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రాగుల రమేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ పుల్లా అశోక్, నాయకులు జనగాని శ్రీనివాస్, ఉడుత శ్రీవాణి,మాలోతు లలిత,మండల శ్యామ్,తుమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

# భారత దేశ సైన్యానికి అండగా 140 కోట్ల భారతీయులు

**బిజెపి నాయకులు, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారీ.**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 10, ప్రజా జ్యోతి:**
దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో ప్రభుత్వానికి భారత దేశ సైన్యానికి 140 కోట్ల భారతీయులు అండగా ఉన్నారని బీజేపీ నాయకులు, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారీ అన్నారు. శనివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన బిజెపి సంస్థాగత నిర్మాణంలో భాగంగా మండల,డివిజన్ కమిటీలను పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేయడంలో భాగంగా "సంఘటన, సంరచన సమావేశం" జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులతో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా ఎన్నికల అధికారి పెదోళ్ళ గంగా రెడ్డి, బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, రాష్ట్ర నాయకులు డా పగడాల కాళీ ప్రసాద్, చాడ శ్రీనివాస్ రెడ్డి, డా పెసరు విజయచందర్ రెడ్డి, డా సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, జిల్లా నాయకులు కూతురు రాజు, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

**బిజెపి పార్టీ బూత్ స్థాయి నుండి పటిష్టం చేయాలి.**

ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతు జాతీయ పార్టీ నూతనంగా ఇచ్చిన ఆదేశాలు మరియు నియమాల ప్రకారం ప్రతి పోలింగ్ బూత్ స్థాయి సంస్థాగత కమిటీలను ఏర్పాటు చేసి బూత్ స్థాయి నుండి పార్టీనీ బలోపేతం చేయాలి అని, ఈరోజున పార్టీకి మంచి అవకాశం ఉంది అని ప్రజలందరు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని దానిని ఓట్ల రూపంలోకి మార్చుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని పేర్కొన్నారు. ప్రజలకు రైతుబంధు రాలేదు, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు, ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వడం లేదని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల



**పరకాల, మే 10, ప్రజా జ్యోతి:**
పరకాల పట్టణం జివిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కొట్టుండి శ్రీనివాస్ ఏకైక పుత్రిక సంయుక్త- భరత్ ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోర్తాల చందర్రావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వంచనగిరి వీరేశం, రేగొండ మండల అధ్యక్షులు తిరుపతి, నాయకులు డాక్టర్ మోటె చిరంజీవి, కె. ఎన్ రావు, హింగె భాస్కర్, రమేష్, శ్రీనివాస్, రాజేశ్వరరావు, బాపూరావు, చందర్ రావు, స్థానిక నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**పొన్నం యువసేన తంగేళ్లపల్లి రమేష్..**

**ఎల్కతుర్తి మే 10 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని టీజీ 24 న్యూస్ రిపోర్టర్ నల్ల రాజిరెడ్డి తల్లి నల్ల పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పొన్నం యువసేన తంగేళ్లపల్లి రమేష్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం కింద 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. తంగేళ్ల పెల్లి రమేష్ మాట్లాడుతూ. మండలంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన సమయంలో ముందుండి కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు నా వంతు గా ఆర్థిక సాయం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, గొడిశాల అర్జున్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి శనిగరపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి సదస్సుల లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారద

**కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఐకెపి సంఘాలకు సూచనలు**



**వర్ధన్నపేట మే 10 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, నల్లబెల్లి గ్రామాల భూభారతి సదస్సులకు శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తహసీల్దార్ విజయసారధి, రెవెన్యూ అధికారులు.పాల్గొన్నారు. అనంతరం ల్యాబర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజరు సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యబాషను తీర్మానించి ఆమోదించిన "ఊకల్ గ్రామ ప్రజలు"

**-గ్రామ ప్రజలను అభినందించిన ధరవాత్ సాంబనాయక్**



**సంగెం,గీసుగొండ, మే10(ప్రజాజ్యోతి):** మండలంలోని ఊకల్ గ్రామ పంచాయతీ ఆవరణంలో పన్నెండు జాతులకు చెందిన ఆర్యబాషను ఊకల్ గ్రామానికి చెందిన ప్రజలు పదాలను తీర్మానం చేసి ఆమోదించారు. అనంతరం ఊకల్ గ్రామ ప్రజలను లంబాడి బాష లిపి వైటర్ ధరవాత్ సాంబ నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా సాంబనాయక్ మాట్లాడుతూ..ఆర్యను ఇండన్ గ్రీకు బాషను ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలోని రాష్ట్రాలలోని వివిధ గ్రామపంచాయితీలలో బాషను తీర్మానము చేసి ఆమోదించాలని సాంబనాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రాంపిసా,రాంబాబు,దోలె శ్రీనివాస్,అంగేరిక కృష్ణమూర్తి,వెంకటేశ్వర్లు,హన్మాంతరావు,రాజేష్వర్ రావు,శ్రీనివాస్,రాజీర్,గాదెరాజు,గోపాల్,రామరావు,మల్లయ్య,పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయం, ఎమ్మెల్యే జిఎస్ఆర్

**శాయంపేట మే 10 ప్రజా జ్యోతి :**
పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని కొప్పుల గ్రామంలో కనులపండువగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపెద్దమ్మతల్లి ఆశీస్సులు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.కొప్పుల గ్రామాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



ముదిరాజ్ కులస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాంచారమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై సతీష్

**- మంత్రి సీతక్క,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రానుండడంతో ముందస్తు జాగ్రత్తలు**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ ఆలయంలో ఈనెల 12 నుండి వారం రోజులపాటు జాతర జరగనుండగా శనివారం ఎస్సై జక్కుల సతీష్,ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ రెడ్డిలు జాతర ఏర్పాట్లను పరిశీలించారు.జాతరకు మంత్రి సీతక్కతో పాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావులు వచ్చే అవకాశాలు ఉండడంతో ముందు జాగ్రత్తగా ఆలయ పరిసరాలను పోలీసులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడుతూ.. జాతరకు తరలివచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని ఉత్సవ కమిటీ చైర్మన్,తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజుకు సూచించారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తిశ్రద్ధలతో నాంచారమ్మ జాతరను జరుపుకోవాలని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ములుగు జిల్లా అధ్యక్షుడు, కేతిరి బిక్షపతి,ఉత్సవ కమిటీ డైరెక్టర్లు పల్లకొండ భాస్కర్,కోనేటి రాజు, కూతాటి శ్రీనివాస్,బండి మహేష్,దేవర్ల సతీష్,దేవర్ల పరమేష్,రైతులు చిర్ర గణేష్,రామకృష్ణ తదితరులున్నారు.

## అకాల వర్షం.....(మొదటిపేజీ తరువాయి)

**దిగుబడి వచ్చినా చేతికిరాని పంట...**
జిల్లాలో గత సంవత్సరం యాసంగిలో 2లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగా, ఈ సీజ న్‌లో లక్షా 21,702 ఎకరాల్లో వరి పంట సాగైంది. ఇం దులో దొడ్డు రకం లక్షా 14,774 ఎకరాలు కాగా, సన్న రకం 6928 ఎకరాల్లో సాగు చేయగా, 3,40,301 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఇందులో దొడ్డు రకం 3,23,639 మెట్రిక్ టన్నులు కాగా, సన్నరకం ధాన్యం 16,662 మెట్రిక్ టన్నులు వస్తుం దని భావిస్తున్నారు. అయితే ఊహించని రీతిలో అకాల వర్షాలు కురవడంతో పంట నీళ్లపాలైంది. ధాన్యం తడ వకుండా రైతులు టార్పాలిన్, పాలిథిన్ కవర్లు కప్పి, తగు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ భారీ వర్షం కురవ డంతో మొత్తం తడిసి ముద్దయింది. కల్లాల్లో ఉన్న ధా న్యం బస్తాలు పూర్తిగా నీటిలో తడిసిపోయాయి.

**చేతికి వచ్చిన పంట వర్షార్పణం...**
గత నెల 30 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు కురి సిన అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంట వ ర్షార్పణం అయింది. వరి పంటకు సంబంధించి నెన్నెల, భీమారం మండలాల్లో రైతులకు భారీ నష్టం వాటిల్లిం ది. ఆయా మండలాల్లో 490 రైతులకు సంబంధించిన 862 ఎకరాల్లో పంట పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిం ది. మొత్తంగా 2 లక్షల పై చిలుకు మెట్రిక్ టన్నుల ధా న్యం నీటిపాలైనట్లు అంచనా. అలాగే మామిడి పంట కు సంబంధించి పలు మండలాల్లో రైతులకు తీరని నష్టం వాటిల్లింది. ఆయా మండలాల్లోని 1814 మంది రైతులకు సంబంధించిన 3713 ఎకరాల్లో మామిడి పంట నేలరాలింది.

**వేగం పుంజుకున్న కొనుగోళ్లు...**
అకాల వర్షాల కారణంగా అన్నదాతకు అపార నష్టం వాటిల్లడం, మరిన్ని అకాల వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అప్రమత్తమైన అధికారులు ధాన్యం కొను గోళ్లలో వేగం పెంచారు. జిల్లాలో ఏర్పాటు చేయాలను కున్న 361 కొనుగోలు కేంద్రాలకు గాను నేటికి 345 ప్రా రంభించి కొనుగోళ్లు వేగవంతం చేశారు. ఇప్పటి వరకు 242 కేంద్రాల ద్వారా 59,500 టన్నుల ధాన్యం కొనుగో లు చేశారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి పోకుండా వెంట వెంటనే కాంటా వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధా న్యాన్ని సైతం ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలిం చి నిలువ చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు అం చనా వేసిన ప్రకారం యాసంగి సీజన్‌లో 3,40,301 మె ట్రిక్ టన్నులు దిగుబడి వస్తుంది. అందులో ప్రైవేటు మార్కెట్లో విక్రయించడం, తాలు, తప్ప పోను కనీసం రెండు లక్షల పై చిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం కొను గోలు కేంద్రాల ద్వారా సేకరించాల్సి ఉంది.

ఇందులో కే వలం 50వేలపై చిలుకు టన్నులు మాత్రమే కొనుగో లు చేశారు. ఇంకా మూడు వంతుల ధాన్యం కొనుగో లు చేయాల్సి ఉంది. ముందుగా నిర్ణయించినట్లు జి ల్లా వ్యాప్తంగా 361 కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉం డగా, నెల రోజులు గడుస్తున్నా....ఇంత వరకు పూర్తి స్థాయిలో సెంటర్లు ఏర్పాటు కాలేదు. మరోవైపు జిల్లా లో ప్రారంభించిన 345 సెంటర్లలో 242 కేంద్రాల్లోనే కొ నుగోలు జరుగుతున్నాయి. మిగతా చోట్ల ఇంకా కొనుగో ళ్లు ప్రారంభించలేదు. ఈ కారణంగానూ అకాల వర్షాల కు ధాన్యానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది.

## మైనర్ బాలికను పెళ్లి చేసుకున్న వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

**దామెర, మే 10 (ప్రజాజ్యోతి)::**
మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి పెళ్లి చేసుకున్న వ్యక్తిపై దామెర పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రానికి చెందిన 17 సంవత్సరాల బాలికను ఇదే మండలానికి చెందిన ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లి పెళ్లి చేసుకున్నాడు. దీనిపై బాలిక తల్లిదండ్రులు మిస్సింగ్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో బాలిక వాంగ్మూలం మేరకు పెళ్లి చేసుకున్న వ్యక్తి పై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. పరకాల ఏసిపి సతీష్ బాబు కేసును విచారణ చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మృతరాలు కుటుంబన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి మే 10:**
గణపురం మండలం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య కుమార్తె కీ.శే. మాల పూజిత గుండెపోటుతో మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి, జన్నయ్య,మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య,మామిండ్ల సాంబయ్య,మల్లికార్జున్,యూత్ నాయకులు గాజర్ల చింటూ, హఫీజ్, వాజీద్, చక్రి, అభి తదితరులు ఉన్నారు.

## ఆపదలో మీ వెన్నంటే ఉంటా...

**కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు**



**హసన్ పర్తి, మే-10(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ %ు% సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా నేడు అతన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ %ు% బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, గొర్రె కిరణ్, శ్రీపాద సతీష్, శ్రీరాం, తోకల జగన్, వీసం సురేందర్ రెడ్డి, చంటి రెడ్డి, జన్ను రవీందర్, భగత్, శ్రీను, యూత్ నాయకులు సౌరం చరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.